

# నవభూమి


## తెలంగాణ అనుబంధం

17 అక్టోబర్,2024 గురువారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు రెవిన్యూ అధికారులు

- చర్యలు తీసుకోని హెచ్ఎండిఏ అధికారులు
- ఆక్రమణలకు సహకరిస్తున్న బాచ్ పల్లి ఎమ్మార్వో పూల్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలి
- అక్రమనిర్మాణదారునిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16:(నవభూమి ప్రతినిధి)**

నిజాంపేట్ సర్వే నెంబర్ 233/13 ప్రభుత్వ భూమి 400 గజాల ఆక్రమించుకున్నా అక్రమఆనుమతులు పొందడమే కాకుండా, అక్రమ నిర్మాణం గత జూన్ నుండి జరుగుతున్న పలుమార్లు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరించడమే కాకుండా, నిర్మాణం పూర్తయ్యే దశలో ప్రభుత్వ భూమిలో నిర్మాణమని కలెక్టర్ కి నివేదిక సమర్పించి చేతులు దులుపుకున్న ఎమ్మార్వో వైఖరి పై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమి లో బిల్డింగ్ కూల్చివేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది.నిజాంపేట్ గ్రామం, బాచుపల్లి మండలం నందు సర్వే నెంబరు 233/13 నందు 400 గజాలు చొప్పున రెండు దిక్కుల గతంలో అనగా అక్టోబర్ 2021లో కబ్జా చేసుకుని నిర్మాణానికి ప్రయత్నించగా భారతీయ జనతా పార్టీ ఫిర్యాదు చేయడం, రెవెన్యూ అధికారులు కూల్చివేయడం, అదేవిధంగా మళ్ళీ ఫిబ్రవరి 2022 లో మరొకసారి కబ్జా చేసుకొని నిర్మాణం ప్రయత్నించగా, కాలనీ ప్రజలు సహకారంతో అడ్డుకోవడం జరిగింది, ఈ విధంగా పలుదపాలు ఈ ప్రభుత్వ భూమి తప్పుడు డాక్యుమెంట్లతో కొనుక్కొని, ప్రైవేటు సర్వే నెంబరు 283/ చూపిస్తూ అనుమతులు పొందడం, రెవెన్యూ రికార్డు ప్రకారం 233/13 ప్రభుత్వ భూమిలో 400 గజాలకి (003465/దీూ/నవీణూ/0408/వీజుణ/2021) +%ం4 2 పొంది, ఈ ప్రభుత్వ భూమిలో అసెంబ్లీ / పార్లమెంట్ ఎన్నికల సమయం నుంచి నిర్మాణం జరుగుతున్న పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకొని బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో వేయి గజాలు కబ్జా చేసుకుని తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించుకోవడం కాకుండా హెచ్ ఎం డిఎ తప్పుడు అనుమతులు పొందడం, తప్పుడు అనుమతులతో నిర్మాణం చేస్తున్న కూడా మున్సిపల్, రెవెన్యూ హెచ్ ఎం డిఎఅధికారులు పట్టించుకోకపోవడం చూస్తేనే అధికారులు ప్రత్యక్ష - పరోక్షంగా సహకరిస్తున్నారని అర్ధమవుతుంది, అంతేకాకుం డా ఎమ్మార్వో ఆగస్టు 12-2024 సర్వే చేసి ప్రభుత్వ భూమిలో భవనం వస్తుంది, నిర్మాణం చేయొద్దని అనుమతులు రద్దు చేయాలని కలెక్టర్కు లెటర్ రాశారు కానీ, నిర్మాణ పనులను నిర్మాణదారుడు రోజు చేస్తూ పూర్తి దశకు వస్తున్నా బాచుపల్లి రెవెన్యూ అధికారులు ఆపకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించడం బహుబద్దూరంగా ఉంది. పైగా హెచ్ఎండి ఆగస్టు నెలలో అనుమతులు రద్దు చేయాలని ఫిర్యాదు చేసిన వారు కూడా అనుమతులు రద్దు చేయకుండా సహకరించడం చూస్తూనే ప్రభుత్వ భూముల పరిరక్షణ రెవెన్యూ హెచ్ఎండిఏ అధికారులకు చిత్తశుద్ధి లేదని అర్థమవుతుంది. తక్షణమే ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి నిర్మాణదారుడుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, ప్రభుత్వ భూమీ ఆక్రమణ, అక్రమ నిర్మాణానికి సహకరించిన బాచుపల్లిపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్బురీ ఆంజనేయులు, అరుణ్ రావు, ప్రసాద్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.233/13 నిజాంపేట్ ప్రభుత్వ భూమిలో సర్వేనెంబర్ 283/P చూపిస్తూ తప్పుడు అనుమతులు ఇచ్చిన HMDA(2021) గతంలో పలుమార్లు నిర్మాణాన్ని ప్రయత్నించి రెవెన్యూ అధికారులు కూల్చివేతల వల్ల సాధ్యం కానిది బాచుపల్లి ప్రస్తుత ఎమ్మార్వో సాకారంతో 19-06-2024 ప్రారంభమై ఇప్పుడు పూర్తి అయ్యే దశకు వచ్చింది, పలుమార్లు ఫిర్యాదు మేరకు ఎమ్మార్వో ప్రభుత్వ భూములు నిర్మాణం అని కలెక్టర్కు రిపోర్ట్ ఇచ్చి బిల్డింగ్ పూర్తి కావడానికి సహకరించడం పై ఈరోజు బాచుపల్లి ఎమ్మార్వోకి 10.30 ఫిర్యాదు చేస్తున్నాం. అందుబాటు లో ఉన్నవారు రాగలరు.మల్లంపేట్ లో అనుమతులు లేని ఐదంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ జూలై 2024 కూల్చివేసిన వేసిన రాష్ట్ర ప్రభుత్వం అధికార (కాంగ్రెస్) పార్టీ అధినాయకుడు తనయుడు రికమండేషన్తో మళ్లీ నిర్మాణ పనులపై బిల్లింగ్ మొత్తం కూల్చివేయడానికి కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదుచేయడం జరిగింది.

# హాల్ టికెట్ ఒకటే

- 21 నుంచి 27 వరకు జరిగే పరీక్షలకు అదే హాల్‌టికెట్టు వినియోగించుకోవచ్చు
- హాల్ టికెట్టును వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో)** :తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు అభ్యర్థులు మొదటి పరీక్షకు ఉపయోగించిన అదే హాల్ టిక్కెట్‌ను మిగిలిన ఆరు పరీక్షలకు (అంటే 21-10-2024 నుండి 27-10-2024 వరకు) ఉపయోగించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు (కన్వెన్షనల్ / డిస్క్రిప్టివ్ టైప్), హైదరాబాద్, రంగారెడ్డి మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాల్లో గుర్తించబడిన 46 పరీక్షా కేంద్రాలలో 21/10/2024 నుండి 27/10/2024 వరకు మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతాయి, హాల్ టిక్కెట్లు 14.10.2024 నుండి అందుబాటులో ఉంచబడ్డాయని కలెక్టరు తెలిపారు. అభ్యర్థులను మధ్యాహ్నం 12:30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రం గేట్లు మధ్యాహ్నం 1:30 గంటలకు మూసివేయబడతాయి. మధ్యాహ్నం 1.30 తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించ బడరని కలెక్టరు స్పష్టం చేసారు. అభ్యర్థులు నలుపు / నీలం బాల్ పాయింట్ పెన్నులు పెన్సిల్ ఎరేజర్ హాల్ టికెట్‌ను దానిపై అతికించిన ఫోటో ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలని, అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే వ్రాయాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థి ఫోటోగ్రాఫ్ సంతకం ముద్రించిన చిత్రాలు స్పష్టంగా ఉన్నట్లయితే మాత్రమే అట్టి హాల్ టికెట్ చెల్లుబాటు అవుతుందని, దీన్ని నిర్ధారించుకో వడానికి, లేజర్ ప్రింటర్‌తో ఎ4 సైజు కాగితంపై ముద్రిం చిన హాల్ టిక్కెట్‌ను తీసుకురండి, ఉత్తమంగా తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్‌తో పాటు కలర్ ప్రింటర్‌ను పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు ప్రింటెడ్ హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అతికించాలి. లేకుంటే అభ్యర్థి దరఖాస్తు తిరస్కరణకు గురవుతుందని కలెక్టర్ వివరించారు. డౌన్‌లోడ్ చేసిన హాల్ టిక్కెట్‌లో అస్పష్టమైన ఛాయాచిత్రం ఉంటే, అభ్యర్థి మూడు (3) పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సక్రమంగా చివరిగా అధ్యయనం చేసిన సంస్థ యొక్క గెజిటెడ్ అధికారి / ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన ఒక అండర్‌టేకింగ్‌తో పాటు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌ను తీసుకురావాలి, పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు అప్పగించండి, లేనిచో అభ్యర్థి పరీక్ష హాల్‌లోకి అనుమతించబడరని కలెక్టర్ పేర్కొన్నారు.

అభ్యర్థి తమ గ్రూప్ - సర్వీసెస్ ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఎంచుకున్న భాషలో అన్ని మెయిన్స్ పరీక్షలను (జనరల్ ఇంగ్లీష్ మినహా) రాయాలి. పరీక్షను ఎంచుకున్న భాషలో కాకుండా ఇతర భాషలో వ్రాసినట్లయితే, అటువంటి సమాధానాల బుక్‌లెట్‌లు చెల్లుబాటు కావని అన్నారు.

అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒక రోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని, పీక్ అవర్స్‌లో పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి పట్టే సమయాన్ని అంచనా వేయాలని, పరీక్షా కేంద్రం ఖచ్చితమైన ప్రదేశాన్ని ముందుగానే తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు.

అభ్యర్థులు ఎలాంటి కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, టాబ్లెట్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, వాలెట్, హ్యాండ్‌బ్యాగ్‌లు, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్‌లు, ఆభరణాలు (మంగళ సూత్రం బ్యాంగిల్స్ సంబంధిత వస్తువులు మినహా) తీసుకురాకూడదని, అభ్యర్థి చప్పల్ మాత్రమే ధరించాలని బూట్లు ధరించకూడదని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాలలో అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి ఎలాంటి క్లోక్ రూమ్ / స్టోరేజీ సౌకర్యం లేదని, ఇట్టి విషయాన్ని అభ్యర్థులు గమనించాలని కలెక్టరు కోరారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిబంధనల మేరకు హాల్ టికెట్ లో సూచించిన పి డబ్ల్యు డి అభ్యర్థులకు మాత్రమే ఒక గంట సమయం అదనంగా ఇవ్వబడుతుందని, వీరు సదర మ్ సర్టిఫికేట్ / అపెండిక్స్ - పరీక్ష రోజున సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్ కి అందించాలని, అదే విధంగా అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్‌పై ముద్రించిన సూచనలను తప్పకుండా చదవాలని కలెక్టర్ సూచించారు.

# సంగారెడ్డి సభకు తరలండి

# చొప్పదండిలో రైతు నేస్తం



**చొప్పదండి ,అక్టోబర్ 15 (నవభూమి):** చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమం నిర్వహించారు. మండలం లోని రైతులకు శనగ పంట , ఇతర పంటల చీడపీడల పై డ్రోన్ వాడకం ,వాటి యొక్క ఉపయోగం పై శాస్త్రవేత్తల చే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు శ్రీమతి ప్రియాదర్శిని, వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, విస్తరణ అధికార్లు రైతులు పాల్గొన్నారు.

# చొప్పదండి విండోను సందర్శించిన ఇతర రాష్ట్రాల సహకార బ్యాంకు బృందాలు




**చొప్పదండి అక్టోబర్ 15 (నవభూమి):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పశ్చిమ బెంగాల్,ఉత్తర్ ప్రదేశ్,ఆంధ్ర ప్రదేశ్ డి సి సి బి బ్యాంకు బృందాలు మంగళవారం సందర్శించాయి. చొప్పదండి సింగిల్ విండో అభివృద్ధి చెందిన తీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్య అతిధులుగా లక్నో బర్డ్ డీజీఎం శ్రీమతి రజనీ పాండే, ఎఫ్ఎం ప్రశాంత్ దుబే క్షేత్ర సందర్శన నిమిత్తం సంఘానికి వచ్చారు. కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం జయప్రకాష్ , కేడీసీసీబీ డీజీఎం బ్రహ్మానంద రావు సంఘం డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చివరి తేదీ అక్టోబర్ 31

**చొప్పదండి అక్టోబర్ 16 (నవ భూమి):** చొప్పదండి మండల కేంద్రంలోని ఎక్సలెంట్ హై స్కూల్లో ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ లు జరుగుతున్నాయని చివరి తేదీ అక్టోబర్ 31అని కరెస్పాండంట్ కె. దేవానంద్ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చదివే అవకాశం కల్పించిందని అన్నారు.



# సంగారెడ్డి సభకు తరలండి

◆ ట్రైబల్ జిల్లా జర్నలిస్టుల అధ్యక్షుడు లావుడియా మనోహర్



**సంగారెడ్డి** ఆల్ ఇండియా గోర్ మళవో నవంబర్ 24,25 తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న భారీ బహిరంగ సభ కు లక్షలాది మంది తరలి రావాలి .తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జిల్లా అధ్యక్షులు లావుడ్యా మనోహర్ చౌహాన్ జిల్లా కేంద్రంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో బుధవారం గోర్ మళ్లావో కరపత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా తెలంగాణ ట్రైబల్ జర్నలిస్ట్ లు ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ చేసి అనంతరం మాట్లాడుతూ గోర్ బంజారాలు పుట్టుకతోనే నాయక్ లు అని గోర్ జాతి ఐక్యత చాటుకోవాల్సిన అవసరం ఎంతో వుందని, గోర్ నాయకుల రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని వారు అన్నారు.అన్ని రాష్ట్రాల నుండి గోర్ బంజారాలు ఈ సభకు హాజరు అవుతున్నారు,కాబట్టి తెలంగాణలోని యావత్ గోర్ బంజారాలు ఈ సభకు తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘ నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అందరూ నవంబర్ 24, 25, తారీఖున జరుగుతున్న, సేవలాల్ మహారాజ్ మహా బోగ్ గోర్ మలావ్ కి ప్రతి ఒక్క ఇంటి నుంచి కొంత బియ్యం శక్తి మేరకు కొంత డబ్బు పప్పు జరుగుతున్న, 20 రాష్ట్రాల గోర్ బంజారా లు మన తెలంగాణకి చుట్టం లాగా వస్తున్నారు. జాగ్రత్తగా ఏలాంటి ఇబ్బంది కలగకుండా చిత్తశుద్ధితో తిరిగి పంపించాల్సిన, అవసరం తెలంగాణ గోర్ ప్రజల మీద ఉంది ప్రతి ఒక్కరూ శక్తి మేరకు ముందుకు రావాలి, ఈ బహిరంగ సభను జయప్రదం, చేయాలని మా పూర్తి మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. కావున ఈ మానుకోట జిల్లా నుండి అతి భారీగా గోర్ బంజారా ప్రజలు తరలి సంగారెడ్డి లో జరుగుతున్న, గోర్ సమ్మేళనం జయప్రదం చేసి గోర్ బంజారాల తాకత్ చూపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రైబల్ జర్నలిస్టు అధ్యక్షుడు లావుడ్యా మనోహర్ చౌహాన్. %ఱఔజీూ% రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్ ,%ఱఔజీూ% కార్యదర్శి సీతారాం నాయక్ గోర్ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ సురేష్ సభ్యులు ఇస్లావత్ రాజేందర్,జర్నలిస్ట్ మోహన్ నాయక్ బంజారా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

◆ గ్రామ పంచాయతీ వర్కర్లకు సిఎఫ్ఈఎస్ఐ ఎందుకివ్వరో ప్రభుత్వం సమాధానం చెప్పాలి

◆ బుద్ధుల జంగయ్య,టంగుటూరి నరసింహారెడ్డి

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొందుర్గు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ ఓ కు విన్నత్ పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కె ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య ఈ కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని తీసుకువచ్చిందని దాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేస్తుందని వెంటనే రద్దు చేయాలని వారు కోరారు గ్రామపంచాయతీ వర్కర్లకు వారాంతపు సెలవులు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా వర్తింపజేసి ప్రమాదంలో మరణించిన వారికి పది లక్షల ఎక్స్గ్రేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో దళితులు గిరిజనులుమాత్రమే గ్రామ పంచాయతీ వర్కర్స్‌గా పనిచేస్తున్నారని దుర్వాసనలు మురికిలో పనిచేస్తున్నారు. కాబట్టి వారికి అంటువ్యాధులు అంటుకునే ప్రమాదం ఉందని అందుకని చేతి బ్లౌజులు బూట్లు సబ్బులు నూనెలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ మీరిచ్చిన విన్నత్ పత్రం పై అధికారులకు పంపించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి





మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ రాములు సీ జంగయ్య మండల నాయకులు సత్యనారాయణ యాదమ్మ రఫీ పామిడి జంగయ్య సత్తయ్య రత్నమ్మ శేఖరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో వైభవంగా గ్రామదేవతల పునఃప్రతిష్టాపన మహొత్సవం

◆ ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకం

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** నందిగామ మండల కేంద్రంలో గ్రామస్తుల సహకారంతో నిర్వహిస్తున్న గ్రామదేవతల ఆలయాల పునః ప్రతిష్టాపన మహొత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. మహొత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నేతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







## కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వం: ఎమ్మెల్యే సత్యం



**చొప్పదండి, అక్టోబర్ 16(నవభూమి):** కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వమని ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజుల్లోపే డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం ఆయన మండలంలోని కాట్నపల్లి గుమలాపూర్ కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ప్రారంభించారు. రైతులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని ఎటువంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ, కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల గంగయ్య, కొట్టే అశోక్, అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గుమ్మలాపూర్ గ్రామస్తులు



**చొప్పదండి:** చొప్పదండి మండలం గుమ్మాలాపూర్ గ్రామస్తులు ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన శివరాత్రి తిరుపతి తన కూతుర్లతో బైక్ పై వెళుతుండగా యాక్సిడెంట్ జరిగింది. ఆసుపత్రిలో వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉండగా గ్రామస్తులందరూ కలిసి లక్ష పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ మునగాల రాజేందర్ మండల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో నూతన గనులు, ఉద్యోగాలు తీసుకురావాలి

**రామకృష్ణాపూర్ అక్టోబరు 16 నవభూమి** సింగరేణి లో నూతన గనులు,పనులు తీసుకరావాలని మందమర్రి ఏరియా హెచ్ఎంఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు జె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్ కె ఓసీపీ గని పై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సింగరేణిలో యువతకు నూతన గనులు, ఉద్యోగాలు వస్తాయని అనుకుంటే సింగరేణిలో విధ్వంసం గత ప్రభుత్వంతోనే మొదలైందని మండిపడ్డారు.2014 నుండి 2024 వరకు గడచిన పదేండ్లలో ఒక్కగని కూడా తెరవలేదని, పదిగనుల వరకు మూతపడటం శోచనీయమని అన్నారు.2014 లో 65వేలమంది సింగరేణి కార్మికులుంటే ఉంటే ప్రస్తుతం 40వేలమంది కార్మికులే ఉండటం అభివృద్ధా అని ప్రశ్నించారు.ప్రస్తుతం రామకృష్ణాపూర్ లో ఓసీపీ సరైన ప్రణాళిక లేక మూసివేయడం జరుగుతుందని అన్నారు.మందమర్రి ఏరియా బ్రతకాలంటే ఆర్ కె ఓసీపీ,కెకె6, శ్రావణపల్లి ఓసి లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దిసుదర్శన్, చొప్పరిరామస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




### అఘాయిత్యాలకు సమాజంలో

# అందరూ బాధ్యులే

- బిఏఎం డిగ్రీ కళాశాలలో అధ్యాపకులతో అభిప్రాయసేకరణ
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు
- మహిళల అత్యాచారాలపై అభిప్రాయ సేకరణ




**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** సమాజంలో ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట మహిళలపై అత్యంత దారుణాలు జరుగుతున్నాయని చిన్న పెద్ద తేడా తెలియకుండా కామాంధులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారని ఇలాంటి అఘైత్యాలకు సమాజం మొత్తం బాధ్యత వహించాల్సిందేనని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో వివిధ విద్యాసంస్థలలో ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు ముఖ్యంగా అత్యాచారాల విషయమై పలువురు అభిప్రాయాలను సేకరించారు. బుధవారం స్థానిక బిఏఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటయ్య గౌడ్, సీనియర్ లెక్చరర్ నాగరాజు, అధ్యాపకులు మశ్చీందర్, శ్రీకాంత్, వరలక్ష్మి, అఖిల, ప్రవీణ తదితరులతో మాజీ ఎమ్మెల్యే పక్కన ప్రత్యేకంగా మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అత్యాచారాలపై వారి అభిప్రాయాలను సేకరించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు మాట్లాడుతూ.. సమాజంలో ప్రస్తుత తరుణంలో అందరిలో పాపభీతి సన్నగిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పు చేస్తే సమాజంలో బతకలేం అనే భావనను అటు గ్రామ పెద్దలు కానీ కుటుంబ వ్యవస్థలో ఇటు ఇంటి పెద్దలు కానీ ఎవరు నేర్పించడం లేదని, ఎవరికి ఏం జరిగితే మనకెందుకులే అని సులువుగా తీసిపారేయడంతో అఘాయిత్యాలు పెచ్చుమిరిపోతున్నాయని అన్నారు. కుటుంబ వ్యవస్థలో తల్లిదండ్రులు ఇంకా పెద్దలు తమ పిల్లల ప్రవర్తనకు, ఇష్టారాజ్యానికి కారకులుగా మారి చెడుదారులలో నడిచే విధంగా ప్రోత్సహిస్తుందని అన్నారు. పిల్లలను చిన్ననాటి నుండి వారికి మంచి చెడులను తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సోషల్ మీడియా, చిన్ననాటి నుండి చేతికి సెల్ఫోన్లు ఇవ్వడం, చిన్న అట్ల చేతికి జల్సా చేసేందుకు ఎక్కువ డబ్బులు ఇవ్వడం, విచ్చలవిడిగా తిరుగుబోతులుగా ఉన్నప్పటికీ అతి గారాబం చేయడం ఇలాంటి ఎన్నో సమస్యలు కుటుంబ వ్యవస్థ నుండి ఎదురవుతున్నాయని అన్నారు. మనుషుల్లో పాపభీతి కొరవడిందని అన్నారు, చలనచిత్రాల ప్రభావం, పాశ్చాత్య ధోరణి, ఇంట్లో సంస్కృతి సంప్రదాయాలకు భిన్నంగా కార్యక్రమాలు నిర్వహించడం లాంటి అనేక అంశాలు సమాజంలో అఘైత్యాలకు ప్రోత్సాహకారంగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుబొట్టు వ్యవహారం నుండి మొదలుకొని సంస్కృతి సాంప్రదాయాలను కాపాడిన నాడు కొంత అఘాయిత్యాలను నిర్మూలించవచ్చని అందరు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా కళాశాల ప్రిన్సిపల్ వెంకటయ్య గౌడ్ మహిళా అధ్యాపకురాళ్ళు ప్రవీణ, వరలక్ష్మి, అఖిల, నాగరాజు మంచి సూచన సలహాలు చేశారు. అన్ని విద్యా కేంద్రాలలో అభిప్రాయాలను సేకరించి చిన్ననాటి నుండి విద్యార్థులకు మంచి చెడు బోధించే విధంగా పాఠ్యాంశాలు పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌లతో క్లాస్ రూమ్స్ డిజిటైజ్ చేయబోతున్న

# స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్

**హైదరాబాద్, 16 అక్టోబర్ (నవభూమి):** ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ పాఠశాలలు మరియు విద్యాసంస్థలు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పి)లను పొందేందుకు జీరో-కాస్ట్ ఇఎంఐ పథకాన్ని ప్రకటించింది. విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సుసంపన్నమైన, సాంకేతికతతో నడిచే అభ్యాస అనుభవాన్ని అందించడం ద్వారా బోధన నిర్వహించే విధానాన్ని విప్లవాత్మకంగా మార్చేందుకు ఈ చొరవ సెట్ చేయబడింది. ఐఎఫ్పి ల పరిచయం తరగతి గదులను ఆధునీకరించడమే కాకుండా సుద్ద మరియు మార్కర్ల వంటి వినియోగ వస్తువుల ధరపై గణనీయంగా ఆదా చేయడంలో పాఠశాలలకు సహాయపడుతుంది. అదనంగా, సాంప్రదాయ చాక్‌బోర్డ్‌లకు దూరంగా మారడం వల్ల సుద్ద ధూళి వల్ల కలిగే శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది.గ్లోబల్ ఆస్మా రిపోర్ట్ ప్రకారం, భారతదేశంలో దాదాపు 6% మంది పిల్లలు ఆస్తమాతో బాధపడుతున్నారు, దాదాపు 30 మిలియన్ల మంది పిల్లలు ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అంచనాల ప్రకారం పిల్లలలో శ్వాసకోశ సమస్యలు పేలవమైన గాలి నాణ్యతతో తీవ్రమవుతున్నాయి, ఇందులో పాఠశాలల్లోని సుద్ద దుమ్ము వంటి ఇండోర్ కాలుష్య కారకాలు ఉన్నాయి."విద్య యొక్క భవిష్యత్తు డిజిటల్ పరివర్తనలో ఉందని మేము నమ్ముతున్నాము మరియు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్లు ఆ దృష్టిలో కీలకమైన భాగం. మా జీరో-కాస్ట్ ఈఎంఐ చొరవ ఆర్థిక భారం లేకుండా ఈ అత్యాధునిక సాంకేతికతను స్వీకరించడానికి పాఠశాలలను అనుమతిస్తుంది. ఇది విద్య మరియు సమాజం రెండింటికీ విజయవంతమైన పరిస్థితి" అని క్విక్‌టచ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ జిందాల్ అన్నారు.ఆర్థిక దృక్కోణం నుండి, స్టాండర్డ్ క్యాపిటల్ దాని నిర్వహణలో ఉన్న ఆస్తులపై (ఏయూఎం) ఏటా సుమారు 15-16% సంపాదించడానికి సెట్ చేయబడింది, అయితే విద్యా వ్యవస్థపై అదనపు భారం ఉండదు. ఈ సంస్థ ఈ కొత్త ఆర్థిక వెంచర్‌కు ?100 కోట్లను కట్టబెట్టింది, వాటాదారుల కోసం విలువను సృష్టించడం-ఆర్థికంగా మాత్రమే కాకుండా సామాజిక ప్రభావం పరంగా కూడా దాని అంకితభావాన్ని నొక్కి చెబుతుంది.

# చొప్పదండి మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చొప్పదండి అక్టోబర్ 16 (నవభూమి):** చొప్పదండి మండలం కాట్నపల్లి, గుమ్లాపూర్ గ్రామాల్లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ నీరజా భూమ్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ కొత్తూరి మహేష్, పౌరసరఫరాల డి ఎం సురేష్, అడిషనల్ డి ఆర్ డి ఓ సునీత,తహసీల్దార్ నవీన్ కుమార్ ఎంపీడీవో వేణుగోపాలరావు, ప్రత్యేక అధికారి తిరుపతిరావు, ఐకెపి ఎపిఎం నర్మద, సిసిలు శ్రీనివాస్, లక్ష్మన్,గ్రామైక్య సంఘం సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ యాదగిరి గౌడ్ పుట్టినరోజు వేడుకలు హాజరైన మాజీ మంత్రి



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** బాలనగర్ మండల మాజీ ఎంపీపీగా పని చేసిన యాదగిరి గౌడ్ పుట్టినరోజు వేడుకలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి హాజరైనారు. బుధవారం ఈ మేరకు బాలనగర్ మండల కేంద్రంలోని పెద్దయపల్లి సమీపంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన పుట్టినరోజు వేడుకలకు డాక్టర్ లక్ష్మారెడ్డి హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ.. 82వ రోజు పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నానని, ఈ వయసులో కూడా తాను తన వ్యక్తిగత పనులను చేసుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి కి టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, నాయకులు బాలు నాయక్, బాలయ్య, సుప్ప ప్రకాష్, లక్ష్మయ్య, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, ఉడిత్యాల మల్లేష్, శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ సాధించిన ముదిరాజ్ బిడ్డ మేఘనను అభినందించిన సంఘం నేతలు

**షాదీనగర్ నవభూమి ప్రతినిధి :** ఆల్ ది బెస్ట్ మేఘన అంటూ షాద్ నగర్ ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్. అందే పైలయ్య షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు శ్రీధర్ వర్మ అందే జంగరాజు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య తదితరులు పేద విద్యార్థినిని అభినందించారు. ఎంబిబిఎస్ సీటు సాధించిన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన భైరమోని రమేష్ మంజుల దంపతుల కుమార్తె మేఘనను అభినందించారు. విద్యార్థి మేఘనను షాద్ నగర్ పట్టణంలో టీ కొట్టు టిఫిన్ సెంటర్ నడుపుకుంటున్న భైరమోని రమేష్, మంజుల కూతురైన మేఘన ఎంబిబిఎస్ సీటు సాధించడం ఎంతో గొప్ప విషయమని అందే బాబాయ్య మనస్ఫూర్తిగా అభినందించి శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమం ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్. అందే పైలయ్య షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు శ్రీధర్ వర్మ అందే జంగరాజు సంద శ్రీను కార్కొండ అంజి కొండే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## రూ.250 మిలియన్ ఒప్పందాన్ని పొందనున్న

# ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఎబిక్స్

◆ స్టాక్ విభజనను పరిగణనలోకి తీసుకునే బోర్డు

**హైదరాబాద్, 16 అక్టోబర్ (నవభూమి)** ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ దాని భారతీయ అనుబంధ సంస్థ ఈ పిక్స్ క్యాష్ గ్లోబల్ సర్వీసెస్ (ఈసీజీఎస్) రూ 250 మిలియన్ల (సుమారుగా) "వార్షిక కాంట్రాక్ట్ విలువ"తో బహుళ-సంవత్సరాల ఒప్పందాలను విజయవంతంగా పొందినట్లు ప్రకటించింది. ఈ కాంట్రాక్టులు హెల్త్‌కేర్, ఇ-కామర్స్, అగ్రికల్చర్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ (బి ఎఫ్ ఎస్ ఐ) మరియు టెలికాం వంటి వివిధ రంగాలలో వ్యాపార కార్యకలాపాలు, ప్రక్రియ నిర్వహణ మరియు కస్టమర్ కేర్ సేవలను కలిగి ఉంటాయి. అబిక్స్ క్యాష్ గ్లోబల్ సర్వీసెస్ ద్వారా ఇటీవల సురక్షితమైన ఒప్పందాలు: ఈ సి జి ఎస్ టాటా టెలి బిజినెస్ సర్వీసెస్‌ని సులభతరం చేస్తుంది, సేల్స్ %ఎ% కస్టమర్ సర్వీస్ కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది. రోజ్గార్ డాట్ కాం కోసం వినియోగదారు అనుభవాన్ని మరియు లావాదేవీ సామర్థ్యాన్ని మెరుగుపరచడం మరియు వ్యక్తిగతీకరించిన కాస్మెటిక్ ఉత్పత్తులలో అమ్మకాలు మరియు కస్టమర్ సేవ కోసం ఏఐ సాంకేతికతను ఉపయోగించుకోవడం, డి టి సి ఈ-కామర్స్ స్పేస్ ఇంక్ నట్ లైఫ్‌స్టైల్‌లో అగ్రగామిగా "వేదిక్స్" మరియు "స్కిన్ క్రాఫ్ట్" బ్రాండ్‌లతో కస్టమైజ్ చేయబడిన ఆఫర్‌లతో జట్టుకట్టడం. ఆయుర్వేదిక్ హెయిర్ కేర్ మరియు స్కిన్‌కేర్ సొల్యూషన్స్, డేటా ఆధారిత, వ్యక్తిగతీకరించిన సంరక్షణ ద్వారా అందం మరియు సంరక్షణ పరిశ్రమను మార్చడం.ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఆపరేషన్‌లతో పాటు పేషెంట్ మేనేజ్‌మెంట్ మరియు సర్వీస్ డెలివరీని ఆప్టిమైజ్ చేయడానికి భారతదేశంలోని ప్రముఖ హాస్పిటల్ చైన్‌లలో ఒకటైన సహ్యాద్రి హాస్పిటల్స్‌తో ఒప్పందాలను పొందడం.కస్టమర్ లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టడానికి ప్రముఖ ఆటోమొబైల్ సంస్థతో భాగస్వామ్యం.ఈ కొత్త కాంట్రాక్టులు ఖాతాదారులకు గణనీయమైన విలువను అందజేస్తాయని మరియు ఎబిక్స్ కోసం స్థిరమైన వృద్ధిని పెంపొందిస్తాయని భావిస్తున్నారు. ఇంకా, అక్టోబర్ 19, 2024న స్టాక్ స్ప్లిట్‌ను బోర్డు పరిశీలిస్తుందని కంపెనీ ప్రకటించింది. "మిస్టర్ భూపేష్ తాంబే నాయకత్వంలో, ఎబిక్స్ క్యాష్ గ్లోబల్ సర్వీసెస్ విభాగం ఐటీ మరియు ఐటిఈఎస్ రంగాలలో రాణించగలదని నేను విశ్వసిస్తున్నాను. వారి బలమైన కస్టమర్-సెంట్రిక్ విధానం వారి విజయానికి కీలకం, ఖాతాదారుల నుండి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ద్వారా ప్రతిధ్వనించబడింది. ఇది మరింత బలపరుస్తుంది. కంపెనీ వృద్ధికి నా ఆశావాదం" అని ఎబిక్స్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ గార్గ్ తెలిపారు.

# ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

◆ సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యం

◆ అప్పులు చేసి కాలేజీ ఫీజులు కడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

◆ బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్

**కల్వకుర్తి,అక్టోబర్ 16,(నవభూమిన్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):**-తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తెలంగాణప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్వీ కల్వకుర్తి తరఫున దారమోని గణేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థని నిర్వీర్యం చేసే పనిలో రేవంత్ సర్కారు ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దే విద్యా శాఖను పెట్టుకుని రాష్ట్రంలో ఐదు వేలకు పైగా ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు దాటినప్పటికీ ఒక రూపాయి కూడా విద్య వ్యవస్థ కోసం,ఫీజు రియంబర్స్మెంట్ కోసం కేటాయించకపోవడం విడ్డూరమని గణేష్ అన్నారు.సమీకృత గురుకులాల పేరుతో,ఇంటిగ్రేటెడ్ విద్య అని చెప్పి గురుకుల వ్యవస్థని నిర్వీర్యం చేయాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పన్నాగం చేస్తుందని,కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాఠశాలల మౌలిక వసతుల కొరకు మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని చేపడితే వాటికి నిధుల కేటాయింపులో అలసత్వం వహిస్తూ,ప్రభుత్వ బడి వ్యవస్థని నీరుగార్చే ప్రయత్నం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్స్ తిరిగి ఇవ్వడానికి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని,విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలల నుండి సర్టిఫికెట్లను తిరిగి తీసుకోవడం కోసం బయట అప్పులు చేసి మరి ఫీజులు చెల్లించి సర్టిఫికెట్స్ తెచ్చుకుంటున్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం,రేవంత్ సర్కారు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని దారమోని గణేష్ ఎద్దేవా చేశారు.రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యం గేట్లకు తాళాలు వేసి మరీ నిరసన తెలిపిన ఫీజు బకాయిలు విడుదల కాకపోవడం ఏంటని గణేష్ ఆరోపించారు,వెంటనే విద్యా వ్యవస్థ పైన రేవంత్ రెడ్డిసర్కారుకు చిత్తశుద్ధి ఉంటే ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవితవ్యాన్ని వారి యొక్క భవిష్యత్తుని కాపాడవలసిందిగా ప్రభుత్వానికి బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మరియు టిఆర్ఎస్ నాయకులు ఐల శేఖర్ గౌడ్,పేర కృష్ణ,అల్లుడు కృష్ణ,వర్కల పరుషరాములు,రమేష్,నాగరాజు పాల్గొన్నారు.





## క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను కోల్పోవడం బాధాకరం

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి

### మృతుడు నాయిని స్వామి కుటుంబానికి పరామర్శ





**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణించడం తనకు ఎంతో బాధ కలిగించిందని మాజీ మంత్రివర్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల రోడ్ ప్రమాదంలో మృతి చెందిన నాయిని స్వామి కుటుంబానికి బీ ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని అభయమిచ్చారు. బుధవారం బాలానగర్ మండలం మొదం పల్లి గ్రామానికి వెళ్లి బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన సొంతంగా 1,00,000/- రూపాయలు, బి ఆర్ఎస్ పార్టీ తరుపున 2,00,000/- రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ వారికి ధైర్యం ఇస్తానని తెలిపారు. బాలానగర్ మండల యూత్ వింగ్ నాయకులు, మొదంపల్లి మాజీ వార్డ్ సభ్యులు నాయిని స్వామి మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా స్వామి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం డి సి ఎం ఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత వేత్త శ్రీధర్ గౌడ్, పార్టీ నాయకులు చెన్నారెడ్డి, శివానందరెడ్డి తదితరులు కలిసి తక్షణ ఆర్థిక సహాయంగా 30 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, బాలనగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం

### మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ మాల

**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :**షాద్ నగర్ పట్టణ కేంద్రం లోని (ఐబి)గెస్ట్ హౌస్ లో మాల మహానాడు ఆధ్వర్యంలో హలో మాల చలో నాగర్ కర్నూల్ కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలపైన అణిచివేయాలని చూస్తున్నారు. మనువాద పార్టీలు మాలలకు అన్యాయం చేస్తున్నాయి. మాలల సత్తా మనువాద పార్టీలకు రుచి చూపిస్తాం నాగర్ కర్నూల్ లో జరిగే భారీ బహిరంగ సభకు షాద్ నగర్ నియోజకవర్గం లో వేలాది మంది మాల కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని మరో ఉద్యమానికి బయలుదేరాలి. నాగర్ కర్నూల్ సభకు భారీ సంఖ్యలో పాల్గొనిమాల మహానాడు నాయకులు మరియు వివిధ పార్టీల మాల నాయకులు గ్రామ, మండల నాయకులు విద్యార్థులు మేధావులు కవులు కళాకారులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయంద్దాం .ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు అర్జున్ కుమార్ మరియు రామచందర్ మహేందర్ మాల మహానాడు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మహేష్,జగన్ , షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షుడు సుంకం నర్సింలు, మాలమహానాడు టౌన్ అధ్యక్షులు శీను, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శేఖర్, కొందరు మండల అధ్యక్షులు అశోక్, కేశంపేట్ మండల అధ్యక్షుడు కుమార్, షణ్ముఖ, శీను, కుమార్,నరేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



### జిల్లాలోని మున్సిపల్ పరిధిలో డ్రోన్ ద్వారా సర్వే చేసి

# మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేయండి

**వికారాబాద్ అక్టోబర్ 16 నవభూమి జిల్లా ప్రతినిధి** జిల్లా లో మున్సిపల్ పరిదిలో డ్రోన్ ద్వార సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారం కల్లెక్ట్రేట్ ఆవరణలో మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్ మరియు మున్సిపల్ అధికారుల ,సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, డిటిసిపి అధికారుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్ కు పూజ చేసి ప్రారంబించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా అభివృది లో బాగంగా మున్సిపాలిటీకి సమస్యలు లేని మాస్టర్ ప్లాన్ తయారు అవుతుందని , భవిష్యత్ తరాలకు అన్ని డిజిటలైజ్ చేయడమే లక్ష్యం మని అన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల సహాయంతో వికారాబాద్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే పకడ్బందీగా క్యాప్చర్ చేయడం జరుగుతుందని. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 స్కీమ్ కింద రాష్ట్రంలో 50వేల నుంచి లక్ష జనాభా కలిగిన 20 మున్సిపాలిటీలను మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే చేయడం కోసం సెలెక్ట్ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి వికారాబాద్ మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఈ మాస్టర్ ప్లాన్ సర్వే సహాయంతో వికారాబాద్ పట్టణము అభివృది చెందుతుందని,చాల సంవత్సరాల క్రితం రూపొందించిన ప్రణాళికలను ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు మార్చేందుకు ఈ డిజిటల్ సర్వే చాల ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే ఉపగ్రహాల సాయంతో మున్సిపాలిటీల పరిధిలోని ప్రాంతాల వారీగా ఉపరితలం ఎత్తు, పరిస్థితులు, రోడ్లు, ఇండ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు, సెల్ టవర్స్, టాయిలెట్స్, రిజర్వాయర్లు, మార్కెట్లు, వైకుంఠధామాలు ఇలా ప్రతిదీ చిత్రాలతో విభాగాల వారీగా సేకరించి బేస్ మ్యాప్‌లను తయారు చేస్తారు. దీన్ని ఆధారం చేసుకుని రాబోయే 30, 40 సం.ల భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు అధికార యంత్రాంగం కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందించే పనిలో నిమగ్నమైంది అన్నారు. పట్టణాల అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో ఈ బేస్ మ్యాప్‌లే కీలకం కానున్నాయన్నారు.అనంతరం కల్లెక్ట్రేట్ సమావేశము హాలు నందుస్తానిక సమస్తలు అదనపు కలెక్టర్ సుదీర్, మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్, సమావేశంలో పాల్గొన్నారు.డిప్యూటీ డైరెక్టర్ డి.టి మరియు సి పి రమేష్ బాబు పి పి టి ద్వార డ్రోన్ సర్వే ద్వార ఏ విదంగా డేటా తీసుకోవాలి, పూర్తి వివరాలు తెలుపుతూ డేటా తీసుకోవడం పై పూర్తి అవగాహనా కలిపించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సర్వే ఆఫ్ ఇండియా జాయింట్ డైరెక్టర్ భాస్కర్ చంద్ర ఫరీదా, డిటిసిపి అడిషనల్ డైరెక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ రాకేష్ రెడ్డి, టిపిఓ వేణుగోపాల్, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, డిటిసిపి అధికారులు, , మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





# భూమిపూజతోనే సరిపెట్టారు

**వేములవాడ:నవభూమి** అధికారుల అలసత్వం, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వెరసి నిధులున్నా వంతెన నిర్మాణం భూమిపూజకే పరిమితమైంది. వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డులో కట్టుకాలువ వద్ద ఏటా భారీ వర్షాలకు వరద ప్రవాహం కారణంగా ఈ ప్రాంత గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో కాలువపై పైవంతెన నిర్మాణానికి ప్రతిపాదన చేశారు. దాదాపు రూ. 2. 5 కోట్లు మంజూరు కాగా అప్పటి ఎమ్మెల్యే సీహెచ్.రమేశ్‌బాబు దాదాపు ఏడాదిన్నర క్రితం భూమిపూజ చేశారు. దీంతో వంతెన నిర్మాణం పూర్తయి తమ కష్టాలు తీరుతాయని ఈ ప్రాంత గ్రామాల ప్రజలు ఆశ పడ్డారు. అయితే పనులు మొదలు కాకపోవడంతో ఈ ప్రాంతీయుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతుంది.వాగు పారితే రాకపోకలు బంద్ వేములవాడ పట్టణ శివారు మల్లారం రోడ్డులోని కట్టుకాలువ వర్షాకాలంలో ఉద్ధృతంగా పారితే ఈ ప్రాంతం వైపు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఏటా వర్షాకాలంలో ఇదే తంతు జరుగుతున్నా అధికారులు పనులు మొదలు పెట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.భారీ వర్షం కురిస్తే భీమేశ్వరకాలువ నీటితో పాటు వ్యవసాయ క్షేత్రాల నుంచి నీరు భారీగా ఈ కాలువలో చేరుతుంది. దీంతో ఈ కల్వర్టు వద్ద వరద ప్రవాహం వల్ల రవాణా స్తంభించిపోతుంది.కల్వర్టు అవతలి వైపు ఉన్న జయవరం, మల్లారం, హన్మాజీపేట, బొల్లారం, లింగంపల్లి, గ్రామాలతో పాటు కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి వైపు వెళ్లే గ్రామాల ప్రజలు, మరోవైపు చందుర్తి మండలంలోని ఎన్గల్, బండపల్లి వైపు వెళ్లే గ్రామాలకు రాకపోకలు నిలిచి పోతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వేములవాడ, సిరిసిల్ల పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఈ మార్గం మీదుగా నిజామాబాద్ జిల్లా సిరికొండ వరకు రవాణా సౌకర్యం నిలిచిపోతుంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ఈ వంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ఈ ప్రాంత గ్రామాల ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతుంది.వర్షాకాలం ఇబ్బందులు పడుతున్నాం కాలువ పారితే మా గ్రామంతో పాటు ఇటు వైపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతుంటాయి. దీంతో దాదాపు ఐదారు గ్రామాల ప్రజలు వేములవాడ వెళ్లడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పై వంతెన నిర్మిస్తే ఈ ప్రాంత గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయి.ఎంద్రాల కిరణ్, జయవరం పనులు మొదలు పెడతాం గుత్తేదారు కొన్ని కారణాల వల్ల పై వంతెన నిర్మాణ పనులు ప్రారంభించలేదు. దీంతో జాప్యం నెలకొంది. ముందుగా కల్వర్టు వద్ద డైవర్షన్ రోడ్డు నిర్మించి త్వరలో పనులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటాం.



## నందిగామ గ్రామంలో గ్రామదేవతల విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** నందిగామ గ్రామంలో గ్రామదేవతల విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి,చేగుర్ పిఏసిఎస్ చైర్మన్ అశోక్,చేగుర్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ విట్టల్, నందిగామ పిఏసిఎస్ వైస్ చైర్మన్ రజినీకాంత్, బందన్ గూడ సర్పంచ్ రాజు,సింగల్ విండో డైరెక్టర్స్, మాజీ వార్డ్ మెంబెర్స్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు పుష్పలత పనితీరు బేష్

### రాజ్ భవన్‌లో ఉపాధ్యాయురాలు పుష్పలతను అభినందించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### ఎంతోమంది అంగవైకల్య విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన పుష్పలత

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ పట్టణంలో కొనసాగుతున్న భవిత అంగవైకల్యా విద్యార్థుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు పుష్పలతకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును అందజేసే అభినందించారు. ఇంటర్నేషనల్ కెన్ డే సందర్భంగా రాజ్ భవన్ లో గవర్నర్ ఆమె పనితీరును కొనియాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని సేవలు చేసి విద్యార్థుల, విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలను పొందాలని కోరారు. ఎంతోమంది అంగవైకల్య విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో వారికంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు పుష్పలత పనితీరును స్థానికులు సైతం కొనియాడారు. ఆమె రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అందుకోవడం పట్ల షాద్నగర్ పట్టణం చెందిన పలువురు ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఆమె సేవలను కొనియాడారు.




## సిబ్బంది కొరత..

# పారదర్శకత ఎలా?

**సారంగాపూర్:నవభూమి** సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో కొంతకాలంగా ఏపీవో, సాంకేతిక సలహాదారు (ఈసీ)లు లేక ఉన్న సాంకేతిక సహాయకుల (టీఏ)కే అదనపు బాధ్యతలు అప్పగించారు.వారికి కేటాయించిన పనుల పర్యవేక్షణతోపాటు అదనంగా వారి పనులు చూసుకోవాల్సి వస్తోంది. జిల్లాలో పలు సాంకేతిక, క్షేత్ర సహాయకుల పోస్టులు కూడా ఖాళీగా ఉండడమే కాకుండా నూతనంగా ఏర్పడిన పంచాయతీలకు క్షేత్ర సహాయకుల నియామకాలు లేకపోవడంతో పాత పంచాయతీ పరిధిలో వారే చూసుకోవాల్సిన పరిస్థితి. గ్రామాల్లో వలసల నివారణతోపాటు ప్రతి కూలీకి పని కల్పించాలన్న ఉద్దేశ్యంతో కేంద్రం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది. గ్రామాల్లో వందల మంది కూలీలు పనులకు వెళుతుండటంతోపాటు వివిధ అభివృద్ధి పనుల కింద రూ.కోట్ల విలువ గల పనులు నిర్వహిస్తున్నారు. ఆయా పనుల పర్యవేక్షించేందుకు సిబ్బంది లేమి, కూలీ భద్రతపై అధికారులు చేతులెత్తేయడంతో పనుల్లో నాణ్యత లేకుండా పోతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇదీ పరిస్థితి జిల్లాలోని 380 పంచాయతీల పరిధిలో నిత్యం వివిధ పనుల నిమిత్తం కూలీలు పనులకు వెళ్తున్నారు. ఆయా కూలీలు చేపట్టే పనుల పర్యవేక్షణకు పూర్తి స్థాయిలో సిబ్బంది నియామకాలు లేకపోవడంతో పనుల్లో అవకతవకలు జరుగుతున్నట్లు ఏటా నిర్వహిస్తున్న సామాజిక తనిఖీల్లో వెల్లడవుతూనే ఉన్నాయి.గ్రామాల్లో నిర్వహించిన పనుల కొలతలు, రికార్డులు చేసేందుకు సాంకేతిక సలహాదారులు మండలానికి ఒక్కరు ఉండాల్సి ఉండగా జిల్లా వ్యాప్తంగా కేవలం ఏడుగురు మాత్రమే ఉండగా, ఏపీవోలు కూడా బీర్‌పూర్, సారంగాపూర్, బుగ్గారం, జగిత్యాల అర్బన్, మేడిపల్లి మండలాల్లో ఖాళీ ఉన్నాయి.గ్రామాల్లో పనులు పర్యవేక్షించే సాంకేతిక సహాయకులు జిల్లా వ్యాప్తంగా 54 మందికి గానూ ప్రస్తుతం 31 మంది పనిచేస్తున్నారు.పలు మండలాల్లో సాంకేతిక సలహాదారులు, ఏపీవోలు ఖాళీలు ఉండటంతో వీరికే అదనపు బాధ్యతలు అప్పగించారు.ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా మార్చడంతో నూతనంగా ఏర్పాటైన వాటికి క్షేత్ర సహాయకుల నియామకాలు చేపట్టకపోవడంతో పాత వారితోనే సర్దుకు పోవాల్సి వస్తోంది. ఇప్పటికే ఉన్న ఆయా గ్రామాల్లో పూర్తి స్థాయిలో లేకపోగా, నూతన పంచాయతీలకు మరింత ఇబ్బందిగా మారింది.380 పంచాయతీలకు గానూ ప్రస్తుతం 242 మంది మాత్రమే క్షేత్ర సహాయకులు కొనసాగుతున్నారు.పంచాయతీలు విడిపోయి ఏళ్లు గడుస్తున్నా పాత పంచాయతీల నుంచే పనులు కల్పించడం, వేర్వేరు ప్రాంతాల్లో కూలీలు పనులకు వెళ్లడంతో ప్రతి కూలీ హాజరు పనుల వద్దకు క్షేత్ర సహాయకులు వెళ్లి నమోదు చేయడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పర్యవేక్షణ కొరవడటంతో కొలతల్లో తేడాలు, గతంలో చేపట్టిన పనుల్లో మళ్లీ చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఏళ్లుగా అందని సామగ్రి ఉపాధి హామీ పనులకు వచ్చిన కూలీలకు పనుల వద్ద వసతులతోపాటు అన్ని రకాలుగా భద్రత కల్పించాల్సి ఉంటుంది. కొన్నేళ్లుగా సామగ్రి పంపిణీ చేయకపోగా కూలీలకు నీడ వసతికోసం గ్రామానికి రెండు, మూడు కవర్లు అందించే వారు. వాటని కూడా నిలిపివేయడంతో చెట్ల నీడకు సేద తీరాల్సిన పరిస్థితి. సీజన్‌లో ఒక్కో సారి గ్రామంలో కనీసం 100 నుంచి 200లకు పైగా కూలీలు పనులకు వెళ్తుంటారు. గతంలో ఉపాధి హామీ పథకం కూలీలకు వచ్చే వారికి గడ్డపార, పారలను అందించేవారు. 2014 నుంచి వాటిని అందించడం లేదు. దీంతో కూలీలు వాటిని కొనుగోలు చేసుకొని పనులకు వెళ్లాల్సి వస్తోంది. రూ.కోట్లలో నిధులు వ్యయం చేస్తున్నా.. పరికరాలు అందించకపోవడం పట్ల కూలీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పనుల వద్ద మెడికల్ కిట్ ఉంచాల్సి ఉండగా సరఫరా లేకపోవడంతో అందుబాటులో ఉన్న ఆశా కార్యకర్తల వద్ద నుంచి తీసుకోవాల్సి వస్తోంది. ప్రమాదాలకు గురైన కూలీలకు ప్రభుత్వం పరిహారం అందిస్తుండగా వాటిపై అవగాహన లేకపోవడంతో సరిగా అందడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి.



# ఆర్టీసీ ఖజానా.. గలగల!

**తాండూరు నవభూమి** దసరా పండగ ఆర్టీసీకి అదనపు ఆదాయాన్ని తెచ్చింది. సాధారణ రోజులతో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారు.మహిళా ప్రయాణికులతోపాటు నగదు టికెట్ ప్రయాణికులను కలిపి ఐదు రోజులుగా రెట్టింపు రాబడితో ఆర్టీసీ ఖజాన గలగలలాడింది. గతంతో పోలిస్తే ఈసారి ఆదాయం బాగుందని అధికారులు పేర్కొంటున్నారు.జిల్లాలో 240 బస్సులు జిల్లాలో మూడు డిపోల పరిధిలో 240 ప్రభుత్వ, ప్రైవేటు బస్సులు ఉన్నాయి. తాండూరులో 96, పరిగిలో 72, వికారాబాద్‌లో 62 బస్సులున్నాయి. మూడు డిపోలు కలిపి ప్రతి రోజు లక్ష కిలోమీటర్ల ప్రయాణం చేసి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. సాధారణ రోజుల్లో తాండూరు డిపోలో రూ.14-15లక్షలు, పరిగి డిపోలో రూ.13-14లక్షలు, వికారాబాద్ డిపోలో రూ.10లక్షల వరకు ప్రయాణికుల నుంచి టికెట్ల ద్వారా వసూలవుతోంది.ఐదు రోజుల్లో రెట్టింపు ఆదాయం..దసరా పండగ ఈనెల 12వ తేదీన రాగా.. పాఠశాలలకు సెలవులు రావడంతో 10వ తేదీ నుంచే ప్రయాణికుల రద్దీ పెరిగింది. పండగ అనంతరం ఈనెల 14వ తేదీన పెద్దఎత్తున తిరుగు ప్రయాణం చేయడంతో ఈ ఒక్కరోజే మూడు డిపోలు కలిపి మహిళల సున్నా టికెట్ తోపాటు నగదు టికెట్ రూపంలో రూ.60,71,441 రాబట్టాయి.డ్రైవర్లు, కండక్టర్ల కృషి ఫలితమే దసరా పండగ వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని డ్రైవర్లు, కండక్టర్లు సెలవులు తీసుకోకుండా డ్యూటీలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి సొంత ఊరు, కుటుంబ సభ్యులందరితో కలిసి పండగ చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రయాణికులు తరలి వచ్చారు. వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్పించాం. డ్రైవర్, కండక్టర్ల కృష్టి ఫలితమే ఆర్టీసీకి అదనపు ఆదాయం తెచ్చిపెట్టింది. ఇందుకు వారికి అభినందనలు. సురేష్‌కుమార్, డిపో మేనేజర్, తాండూరు



# కల్తీ కబళిస్తోంది

**సిరిసిల్ల:నవభూమి** శుభకార్యంలో మిగిలిన ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ వింధ్యరాణి ఆహార పదార్థాలు పండిన చోటు నుంచి లేదా తయారైన చోటు నుంచి వినియోగదారులకు చేరే క్రమంలో కొందరు స్వార్థపరుల వల్ల కల్తీకి గురవుతున్నాయి.పదార్థాలు ఆకర్షణీయంగా ఉండాలనో.. ఎక్కువకాలం నిలువుండాలనో.. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందాలనో ఇలా రకరకాల ప్రయోజనాలు ఆశించి అవసరం లేని రసాయనాలు వాడి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. అందుకే శరీరంలో ఏదో తెలియని నిస్సత్తువ. కొందరికి తింటే అరగటం లేదు. శుభ్రమైన నీరు.. నాణ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులో లేకుండా పోతున్నాయి డబ్బులిచ్చీ జబ్బు పడాలా? ఉదయం లేచినప్పటి నుంచి డబ్బిచ్చి సేవలు పొందుతున్నాం. ప్రతి సందర్భంలోనూ వినియోగదారులమే. మనకు కావాల్సిన వస్తువులు అమ్మేది, సేవల్ని అందించేది ప్రైవేటు వ్యక్తులు.. సంస్థలు.. ప్రభుత్వమైనా కావచ్చు.. చెల్లించిన సొమ్ముకు తగిన ప్రతిఫలం ఆశించడం వినియోగదారుల హక్కు. డబ్బిచ్చి అనారోగ్యం పాలవడం ఎంతవరకు సమంజసం. అవసరమైనప్పుడు హక్కు వినియోగించుకునే చైతన్యం ప్రతి ఒక్కరిలో ఉండాలని పౌరసమాజం కోరుకుంటోంది.కనిపెట్టడం ఇలా..చిన్న సీసాలో కొద్దిగా పాలు తీసుకొని గిలకొట్టాలి. డిటర్జెంట్ లాంటివి కలిపితే నురగ ఎక్కువగా వస్తుంది.తెల్లని బ్లాటింగ్ పేపర్‌ని తడిపి కానీ తడి దూదితో కానీ కూరగాయలు, పండ్లు తుడిస్తే కృత్రిమ రంగు ఉంటే తెలిసిపోతుంది.ఐస్ క్రీం కొంచెం విడిగా తీసి దానిమీద రెండు చుక్కల నిమ్మరసం పిండాలి. నురగలు వస్తే కల్తీ జరిగినట్లే.మిరియాలను ఆల్కహాలులో వేస్తే మునిగిపోతాయి. బొప్పాయి గింజలు కలిస్తే తేలుతాయి.పంచదార, ఉప్పుల్లో కల్తీ జరిగినట్లు అనుమానమొస్తే చెంచాడు తీసుకొని నీళ్లలో వేస్తే అవి కరిగిపోతాయి. కల్తీ ఉంటే చాక్‌పొడి అడుగున పేరుకుంటుంది.కాస్త తేనెలో దూదిని ముంచి తీసి వెలిగిస్తే మండుతుంది. కల్తీ అయితే చిటపటలాడుతుంది.కరిగిన నెయ్యిలో ఒక స్పూన్ చక్కెర వేసి బాగా కలపాలి. ఐదు నిముషాల తర్వాత అది ఎరుపు రంగులోకి మారితే కల్తీ జరిగినట్లు.పసుపు కానీ పప్పు కానీ.. కొద్దిగా నీళ్లలో వేసి దాంట్లో కొన్ని చుక్కలు హైడ్రోక్లోరిక్ ఆసిడ్ వేయాలి. మెటానిల్ ఎల్లో కల్తీ జరిగితే నీరు ఊదారంగులోకి మారుతుంది. పసుపులో లెడ్ క్రోమైట్ కలిసినట్లయితే నీళ్లు మరీ ఎక్కువ పచ్చగా మారుతాయి. మంచి పసుపు నీళ్లలో కరగకుండా అడుగున చేరుకుంటుంది.ఎలా చేస్తారంటే..పాలు, పాల ఉత్పత్తులు: తరచుగా కల్తీకి గురయ్యేవి నిత్యం వాడే పాలు. అందులో ఏ నీళ్లు పడితే ఆ నీళ్లు కలిపితే అనారోగ్యం తప్పదు. పాల రంగూ, చిక్కదనం కోసం చాక్ పౌడర్,



యూరియా, కాస్టిక్ సోడా, హైడ్రోజన్ పెరాక్సైడ్ లాంటివి కలుపడం వల్ల జీర్ణ సంబంధ సమస్యలు, పిల్లల్లో హార్మోన్ల సమస్యలు వస్తాయి.ఆకర్షణీయంగా కన్పించేందుకు మెటానిల్ ఎల్లో కలర్ కలుపుతారు. ఇది కలిపిన ఆహారపదార్థాలు తింటే న్యూరోటాక్సిసిటీ అనే సమస్యతో నాడీ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది.మసాల దినుసులు: మిరియాల్లో బొప్పాయి గింజలు, పసుపులో మెటానిల్ ఎల్లో, రెడ్ ఆక్సైడ్, ఇంగువలో మట్టి, కారంలో ఇటుక పొడి కలుపుతారు. ఖరీదైన కుంకుమ పువ్వులో మొక్కజొన్న పీచును కలుపుతారు.కూరగాయలు, పండ్లు: కాపు ఎక్కువగా వచ్చేందుకు, పురుగు పట్టకుండా ఉండేందుకు ఎన్నో రసాయన మందులు వినియోగిస్తున్నారు. ఆకర్షణీయంగా కనిపించడానికి రసాయన రంగుల్ని ఇంజెక్ట్ చేస్తారు. ఆకుపచ్చని కూరలు మరింత పచ్చగా తాజాగా కనిపించేందుకు మాలకైట్ గ్రీన్ అనే రసాయన రంగు క్యాన్సర్ కారకం కూడా. ఇంకా ఆక్సిటోసిన్, శాకరిన్, వ్యాక్స్, కాపర్ సల్ఫేట్ వంటివి వాడుతున్నారు.ఇదీ నేపథ్యం..1945లో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ స్థాపనకు గుర్తింపుగా ఏటా అక్టోబర్ 16న ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'మంచి భవిష్యత్తు కోసం ఆహారం అందించడమే లక్ష్యం' అనే థీమ్‌ను ఈ ఏడాది తీసుకున్నారు.వృథా వద్దు..జనాభాకు అనుగుణంగా అవసరమైన ధాన్యంతోపాటు ఇతరత్రా ఆహార పదార్థాలు సరిపోవడం లేదు. శుభకార్యాల సందర్భంగా మిగిలిన ఆహారం వృథాగా పాడేస్తున్నారు. అవే పదార్థాలను అనాథలకు, పేదలకు అందాలనే సంకల్పంతో కొందరు స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారు. వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమం 9949 914242కు ఫోన్ చేస్తే వారే వ్యాన్ లేదా ఆటోలో వచ్చి ఆహారం తీసుకొని వెళ్తారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ దంపతులు ఆరేళ్లుగా శుభకార్యాల్లో మిగిలిన ఆహారాన్ని స్లమ్ ఏరియాలోని కుటుంబాలకు అందిస్తున్నారు. 93945 05101కు ఫోన్ చేస్తే వారే అద్దె ఆటోలో తీసుకెళ్లి పేదలకు అందిస్తున్నారు.

## కులగణన జీవో జారీ పట్ల పూలే చిత్రపటానికి పుష్పాభిషేకం



**జన్నారం** రాష్ట్రంలో బీసీ సంఘాల ఉద్యమం ఫలించింది.10వ తేదీన సమగ్ర కుల గణన సర్వే చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వము జీవో నెంబర్ 18 జారీ చేసినందున బీసీ కులాల ఉద్యమ పోరాటం సంఘం తరఫున బుధవారం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పాభిషేకం చేయడం జరిగినది.ఈ సందర్భంగా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు సహచర మంత్రివర్గ సభ్యులు ఉన్నతాధికారులు కలిసి సమగ్ర కుల గణన సర్వే చేపడుతున్న సందర్భంగా వారికి ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు.60 రోజుల లోపల సమగ్ర కులగణన సర్వే చేపట్టే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య , కో కన్వీనర్ మూల భాస్కర్ గౌడ్ , మంచిర్యాల జిల్లా బిసి కేయుపిఎస్ కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ, పొనకల్ జన్నారం పట్టణ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ , గౌడ సంఘం యువ నాయకుడు ఎరుకల రమేష్ గౌడ్ , పెండ్యాల మురళి, బావన్లపెల్లి శ్రీనివాస్,దోనోజు శ్రీనివాస్, శ్రీపాద కిరణ్, శ్రీపాద శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాతి ప్రవీణ్ కుమార్తెను దీవించిన పలువురు ప్రముఖులు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** ఎన్ హెచ్ 44 హొటల్ యజమాని ఇస్నాది ప్రవీణ్ కుమార్తె ఆకాంక్ష సారీ ఫంక్షన్ కు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. స్థానిక ఏవి కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ నరేందర్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ యజమాని అశోక్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కేపీ, టీఎన్జీవో తాలూకా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మధురాపురం ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ బచ్చలి నరసింహ, జర్నలిస్ట్ అరుణ్ కుమార్, తదితరులు చిరంజీవి ఆకాంక్షను దీవించారు.

## మాదక ద్రవ్యాలపైఅవగాహన సమావేశం

**చొప్పదండి: అక్టోబర్ 16 (నవభూమి):** చొప్పదండిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్సై అనూష ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పై అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్తు బంగారుమయం చేసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ గురించి విద్యార్థులకు వివరించారు. ఫోక్స్ చట్టం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ ని శాలువాతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# గీత కార్మికుల భద్రతకు రక్షణ కవచం సేఫ్టి కిట్

- గీత కార్మికులకు రక్షకకవచం కిట్‌ల పంపిణీ
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 16 (నవభూమి ప్రతినిధి):** గీత కార్మికులను ప్రమాదాల నుంచి రక్షించుకోవడానికి కాటమయ్య రక్షక కవచం కిట్ ఉపయోగ పడుతుందని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని ప్రజాభవన్ క్యాంపు కార్యాలయంలో కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. చెట్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్లు అందించడం జరుగుతోందని చెప్పారు. ఈ కిట్ కార్మికులకు ప్రాథమిక రక్షణను అందిస్తూ, ప్రమాదాల కారణంగా గాయపడకుండా ఉండేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. గౌడ కులస్తులకు ప్రభుత్వ పక్షాన పెన్షన్లు, ప్రమాదాల సమయంలో పరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గ్రామాల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం



పెరుగుతోందని, దానిని వివరించేందుకు పోలీసు వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి, వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ పాండు రంగారెడ్డి, నాయకులు లక్ష్మీపతి గౌడ్, శేఖర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బింగి దేవదాస్, నాయకులు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, ధనరాజ్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.



## పీసా గ్రామసభ ద్వారా ఇందిరమ్మ కమిటీల ఎంపిక ప్రక్రియ జరపాలి

### ఏజెన్సీ చట్టాలను దిక్కరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు

### జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



**వాజేడు అక్టోబర్ 16 నవభూమి :-** ఇందిరమ్మ కమిటీలు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని,5 వ షెడ్యూల్డ్ భుభాగంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా గ్రామసభ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరగాలని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పూనెం సాయి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ సరైన పద్ధతి కాదని,రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్ (342) ప్రకారంగా 1/70 చట్టాన్ని అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో పూర్తి హక్కులు పిసా గ్రామ సభలకే ఉంటుందని,లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కీలక పాత్ర పిసా గ్రామసభలకే ఉంటుందని ఆయన వాపోయారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనూ, కాంగ్రెస్ ప్రభుత్వం కుడా యాదావీధిగా పాటిస్తూ, ఏ మాత్రం ఏజెన్సీ ప్రాంత చట్టాలు పట్టించుకోకుండా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పని చేయడం సరైన పద్ధతి కాదనీ ఆయన మండిపడ్డారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి, ఏజెన్సీ ప్రాంతంలో ఈ జీవో లో కలిగిన మార్పులు పెసా చట్టానికి అనుగుణంగా మార్చాలని పూనెం సాయి అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లు ఆదివాసి నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని అన్నారు,గత ప్రభుత్వ డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేసిందని, ఏ ఒక్క ఆదివాసికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు.

## వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన కల్వకుర్తి సీఐ నాగార్జున




**నాగర్ కర్నూల్–నవభూమి** జిల్లా కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తా పలు వాహనాలను తనిఖీ చేయడం నెంబర్ ప్లేట్ లేని వాహనాలను.సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులను రాంగ్ రూట్ లో వెళ్లే వాహనాలను తనిఖీ అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. కల్వకుర్తి సీఐ నాగార్జున మాట్లాడుతూ,మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వద్దని ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, కావున ఎవరు కూడా మద్యం తాగి వాహనాలు నడపరాదని, అలాగే తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపలని, డ్రంక్ అండ్ డ్రైవ్ నందు పట్టుబడిన వాహనదారుల యొక్క వాహనాలు సీజ్ చేయ బడతాయని మరియు వారి యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుందని అదేవిధంగా భారీ జరిమానా జైలు శిక్ష ఉంటుంది, కావున ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదు. అని సీఐ నాగార్జున అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సెకండ్ ఎస్సై. కల్వకుర్తి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### రాడార్ కేంద్రం రాకతో

# జిల్లాకు మహర్దశ



**వికారాబాద్ నవభూమి** ప్రజలకు అభివాదం చేస్తున్నకేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఎం రేవంత్‌రెడ్డి 'నేవీ రాడార్ కేంద్రాన్ని దామగుండంలో ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది.తద్వారా ప్రజలకు మేలు చేకూరుతుంది. ఇదే ఉద్దేశంతో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి దశాబ్దన్నర కాలంగా కేంద్రం ఏర్పాటుకు ఎంతో కృషి చేశారనీ, ఆ కల నేడు సాకారమైందని' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం పూడూర్ మండలం దామగుండం పరిసర ప్రాంతంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి నేవీ రాడార్ కేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఇక్కడనుంచే రాడార్ ప్రాజెక్టు (వీఎల్ఎఫ్) ఏర్పాటు కావడంతో జిల్లా ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తిస్తుందని ఆయన అన్నారు.ప్రకృతి ప్రేమికులకు ఒక్కటే చెబుతున్నానని.. ప్రాజెక్టును వివాదం చేయడం, లక్షల చెట్లు తొలగిస్తున్నారని ప్రజల్లో అపోహలు సృష్టించడం సరి కాదని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, చేవెళ్ల, మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డి.కె.అరుణ, పరిగి, తాండూర్, చేవెళ్ల ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, యాదయ్యలకు నావికాదళ ప్రధానాధికారి దినేష్ కె త్రిపాఠి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, మల్టీ జోన్–2 ఐజీ సత్యనారాయణ, జిల్లా అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.అభివృద్ధికి మైలురాయి: టీఆర్ఆర్ రాడార్ కేంద్రం ఏర్పాటు చేయడం అభివృద్ధికి మైలురాయిగా మారుతుందని, రానున్న రోజుల్లో జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. రాడార్ కేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేవీ పాఠశాలల్లో చదివే ఈ ప్రాంత విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని, గతంలో నేవీ పాఠశాలల్లో చదివి రాష్ట్రంలో ఉన్నత ఉద్యోగాల్లో కొనసాగుతున్న పలువురి ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. పర్యావరణ పరిరక్షకులు ఎవరైనా తనను కలిస్తే వారిని తన సొంత ఖర్చులతో తమిళనాడులో కొనసాగుతున్న నావి రాడార్ కేంద్రానికి తీసుకెళ్లి అనుమానాలను నివృత్తి చేస్తానని తెలిపారు.గంట ముందే మారిన రూటు మన్నెగూడ కూడలిలో నిలిపివేసిన వాహనాలు పూడూరు: రాడార్ కేంద్ర శంకుస్థాపనకు హాజరయ్యేందుకు కేంద్ర రక్షణమంత్రి



రాజ్‌నాథ్‌సింగ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇతర ప్రముఖులు హెలికాప్టర్ ద్వారా చేరుకునే విధంగా మొదట రూపొందించిన పోలీసుల రూట్ మ్యాప్ తరువాత మారింది. మధ్యాహ్నం 12.30 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగాల్సి ఉంది. ఆకాశంలో మబ్బులు, చిరు జల్లుల కారణంగా భద్రతా సిబ్బంది రోడ్డు మార్గానికి మార్చినట్లు 12.20 గంటలకు స్థానిక పోలీసులకు సమాచారం అందింది. ఎస్పీ నారాయణరెడ్డి మన్నెగూడకు చేరుకుని హైదరాబాద్– బీజాపూర్ జాతీయ రహదారిపై ఎక్కడికక్కడ సిబ్బందిని మోహరించి పర్యవేక్షించారు. బస్సులు ఇతర వాహనాలను నిలిపి వేయించారు. దీంతో మన్నెగూడ కూడలిలో అరగంట పాటు ఇరువైపులా రాకపోకలు స్తంభించాయి. మంత్రుల కాన్వాయి 1.20 గంటలకు మన్నెగూడ దాటింది. తరువాత వాహనాలను వదిలిపెట్టారు.పదనిసలు.. కార్యక్రమంలో పాల్గొన్న నేవీ అధికారులు, స్థానికులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, ఉమారెడ్డి దంపతులు కొడుకు రిత్విక్‌రెడ్డితో కలిసి రెండు గంటలు ముందుగానే సమావేశానికి విచ్చేశారు. ప్రాజెక్టు నమూనాను భార్యకు వివరించి చెప్పడాన్ని పలువురు ఆసక్తిగా గమనించారు.వ్యాఖ్యాత కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, బండి సంజయ్‌ల పేర్లు సంబోధించగానే భారత్ మాతాకీ జై అని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిల పేర్లు పలికితే 'జై కాంగ్రెస్' అని సభికులు నినాదాలు చేశారు.కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వేదికపై నున్న వారిని పేరుపేరునా పిలిచారు. ఎమ్మెల్సీ విప్ మహేందర్‌రెడ్డి పేరు విస్మరించడంతో అభిమానులు నిరాశ వ్యక్తం చేశారు.జ్ఞాపికలను అందించేటప్పుడు వ్యాఖ్యాత.. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి బదులుగా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు పేరు పిలవడంతో సభలో కలకలం రేగింది. తరువాత పొరపాటు తెలుసుకొని చేవెళ్ల ఎంపీని పిలిచారు.మంత్రుల రాక నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేశారు. పాస్ ఉంటేనే క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించారు. పాస్‌లు లేనివారిని అనుమతించలేదు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష



**కాటారం,అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికీ భూపాలపల్లి జిల్లా మెజిస్ట్రేట్ రామచంద్రరావు జైలు శిక్ష,జరిమాన విధించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కాటారం గ్రామానికి చెందిన బొడ్డు శ్రీధర్ తండ్రి.సమ్మయ్య డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 4 రోజుల జైలు శిక్ష ,1000 జరిమానా అలాగే మహాముత్తారం మండలం కనుకునూర్ గ్రామానికి చెందిన రేగ నాగభూషనం తండ్రి. అచ్యుతరావు కు రెండు రోజుల జైలు శిక్ష ,వేయి రూపాయల జరిమానా విధించి పరకాల సబ్ జైలు పంపించడం జరిగింది.వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపరాదని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ వాహన దారులకు సూచించారు. మద్యం త్రాగి వాహనాలు నడిపినచో చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సేవా రత్న అవార్డు గ్రహీత ఐలినేని నవీన్ రావుకు ఘన సన్మానం



**కాటారం,అక్టోబర్ 16 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని దేవరాంపల్లి గ్రామానికి చెందిన నవీన్ రావు ఇటీవలనే ఇంటర్నేషనల్ అవార్డు తీసుకున్న సందర్భంగా బుధవారం సాయంత్రం కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శాలువా తో సన్మానం చేశారు. అనంతరం స్వీట్స్ తినిపించి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ నవీన్ రావు సేవ రత్న ఇంటర్నేషనల్ అవార్డు తీసు కోవడం మన అందరికి గర్వ కారణం అని అన్నారు.అలాగే యువత కూడా నవీన్ రావు ను ఆదర్శంగా తీసుకొని రాజకీయలలోకి రావాలి అని అన్నారు.అలాగే భవిష్యత్తు లో నవీన్ రావు మరిన్ని అవార్డు లు తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్,బోయిని రాజయ్య యాదవ్,మొగిలి రాజు కుమార్ యాదవ్,కొండగొర్ల రాంనారాయణ, ఆత్మకూరి కుమార్ యాదవ్,సంపత్,బీరిల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కండే కృష్ణ మోహన్ సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి,అక్టోబర్ 16,(నవభూమి ప్రతినిధి):**–కల్వకుర్తి పట్టణంలో ని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ప్రధానచార్యులు గా విధులు నిర్వహిస్తున్న కండే కృష్ణ మోహన్ శ్రీ సరస్వతీ విద్యా పీఠం పాలమూరు విభాగంలో అకడమిక్ ఇంచార్జి గా పదోన్నతి పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పాల్గొన్నారు.మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ,విద్యార్థుల అభ్యున్నతి , క్రమశిక్షణ మరియు పాఠశాల అభివృద్ధి కోసం వారు చేసిన సేవలను కొనియాడారు,వారు భవిష్యత్ లో కూడా ఈ సమాజ శ్రేయస్సు కోసం విద్యార్థులను తీర్చిదిద్దాలని, వారు యింకా ఎన్నో పెద్ద పదవులు పొందాలని కోరారు.ఈకార్యక్రమంలో సమితి అధ్యక్షులు డా. దామోదర రెడ్డి,సభ్యులు మురళీధర్ రెడ్డి, మురళి,శివరాం,బాలరాజు,మాధవరెడ్డి, ఆంజనేయులు,పాఠశాల ఆచార్యులు, మతజీలు,పూర్వ విద్యార్థులు,మరియు పుర ప్రముఖులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మోడల్ సాధించిన గారెపల్లి విద్యార్థిని



**కాటారం,అక్టోబర్ 16 నవభూమి ప్రతినిధి:**రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన స్పోర్ట్స్ ఫర్ ఆల్ క్రీడోత్సవాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లి కి చెందిన రామిళ్ల అనయ అనే బాలిక సిల్వర్ మోడల్ కైవసం చేసుకుంది.అక్టోబర్ నెల 15, 16 తేదీలలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన స్పోర్ట్స్ ఫర్ ఆల్ ఛాంపియన్ షిప్ లో భాగంగా ఆర్చరీ విభాగంలో అండర్ టెన్ కాంపౌండ్ విభాగం లో రామిళ్ళ రాజశేఖర్ కూతురు రామిల్ల అనయ రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మోడల్ సాధించింది.ఈ సందర్భంగా కోచ్ డి.శ్రీనివాస్ విద్యార్థినీ రామిళ్ల అనయ కు అభినందనలు తెలియజేసాడు.అలాగే కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ నుండి కూడా అభినందనలు తెలిపారు.గారెపల్లికి చెందిన రామిల్ల అనయ ఎంపిక కావడం పట్ల స్థానికులు సంబరాలు చేసుకున్నారు.

# వికారాబాద్ పట్టణ సీఐగా భీమ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**వికారిబాద్ అక్టోబర్ 16 నవభూమి జిల్లా ప్రతినిధి** వికారాబాద్ పట్టణ సిఐగా భీమ్ కుమార్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు గతంలో పట్టాన సిఐగా పనిచేసిన నాగరాజ్ సస్పెండ్ కావడంతో ఆయన స్థానంలో భీమ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా పట్టణ సీఐ భీమ్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్య అయినా మధ్యవర్తులను కాకుండా నేరుగా వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు వచ్చి బాధితులే ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు వికారాబాద్ ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు

# గ్రామాల్లో నీటి కొరత ఏర్పడకుండా చేసి పంపులను వెంటనే మరమ్మతులు చేయాలి

## ఎంపీడీవో విజయలక్ష్మి



**వికారిబాద్ అక్టోబర్ 16 నవ భూమి జిల్లా ప్రతినిధి** గ్రామాల్లో నీటి కొరత కల్గకుండా చేతి పంపులను బోర్లను వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు నీటి వసతి కల్పించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు బుధవారం మండలంలోని వాడుకలో లేని చేతి పంపులను మరమ్మతు చేసి వాడుకలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు బోరు పంపులు ఎక్కడెక్కడ పనికి రాకుండా ఉన్నాయో వాటిని కూడా మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తే ప్రజలకు వాడుకునే విధంగా పుష్కలంగా నీరు అందించిన వారవుతారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డి ఈఈ సువర్చల ఏ ఈ అభిషేక్ పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వికారాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తుంటే అడ్డుకోవడం మానుకోండి

## బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు మానుకోండి

## అభివృద్ధికి సహకరించండి

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధారపు బుచ్చిరెడ్డి




**వికారిబాద్ అక్టోబర్ 16 నవభూమి జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లాను అభివృద్ధి పరుస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేని బి ఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని అడ్డుకోవడం మానుకొని ప్రభుత్వానికి జిల్లా అభివృద్ధికై సహకరించాలని మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధారపు బుచ్చిరెడ్డి హితవు పలికారు వికారాబాద్ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ శాసనమండలి ప్రభుత్వ వీప్ జిల్లా వాసు లే అయినందున జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పట్టాలని ఉద్దేశంతో పూడూర్ మండలంలో రాడార్ కేంద్రాన్ని శంకుస్థాపన చేశారని త్వరలో పనులు కూడా ప్రారంభిస్తారని ఆయన అన్నారు రాడార్ కేంద్రం ఒకటే కాకుండా జిల్లాకు అనేక పరిశ్రమలు రానున్నాయని వికారాబాద్ జిల్లా మహర్దశ మరణం ఉందని ఆయన తెలిపారు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు ఆయన తెలిపారు జిల్లా అభివృద్ధిని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోమని తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు ఇప్పటికైనా మనసు మార్చుకొని జిల్లా అభివృద్ధికై ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన సూచించారు

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**కాటారం,అక్టోబర్ 16 నవభూమి ప్రతినిధి:** డిప్యూటీ కమీషనర్ అఫ్ వరంగల్ జి.అంజన్ రావు,జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రోహిబిషన్ %ఇ% ఎక్సైజ్ ఆఫీసర్ వి.శ్రీనివాస్ ల ఆదేశాల అనుసారం బుధవారం రోజున కాటారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మలహార్రావు మండలం లోని తాడిచెర్ల,కాపురం,మల్లారం గ్రామాలలో నాటు సారా స్థావరలపై దాడులు నిర్వహించి 4 కేసులు నమోదు చేసి,ఇద్దరు నాటు సారాయి నిర్వాహకులను అరెస్ట్ చేసినట్లు కాటారం ఎక్సైజ్ ఎస్ఐ కిష్టయ్య తెలిపారు.వారి వద్ద నుండి 8 లీటర్ల నాటు సారాయి,20 కిలోల చక్కర ను స్వాధీనం చేసుకొని,600 లీటర్ల చెక్కర పానకం ను ధ్వంసం చేసినట్లు తెలిపారు.గ్రామాలలో ఎవరైనా నాటు సారాను అమ్మిన, తయారు చేసిన,రవాణా చేసిన చట్ట ప్రకారం చర్యలు తప్పవని తేలిపారు. ఈ దాడులలో కాటారం ఎక్సైజ్ ఎస్ఐ బి.కిష్టయ్య, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాంచందర్,కానిస్టేబుళ్లు కోటేశ్వర్,వెంకట్ రాజు లు పాల్గొన్నారు.







# కాటారం మండలంలో హైడ్రా తరహా వ్యవస్థను విస్తరింపజేయాలి

## చెరువులు,కాల్వలు కబ్జా చేసిన పట్టింపు లేదా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంథని చిరంజీవి మాదిగ డిమాండ్



**కాటారం,అక్టోబర్ 16 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం తో పాటుగా, మండలంలోని చెరువులు, కుంటలు,కాల్వలు ఆక్రమణలకు గురవుతున్నాయని కాటారం మండలంలో కూడా హైడ్రా ను విస్తరింప చేయాలని డిమాండ్ చేసాడు. హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అన్ని మండలాలకు హైడ్రా విస్తరింపజేయాలని బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంథని చిరంజీవి మాదిగ డిమాండ్ చేశాడు.చిరంజీవి మాట్లాడుతూ ప్రతి మండలంలో హైడ్రా ను విస్తరింప జేసి చెరువులు నాళాలు కబ్జా చేస్తున్న భూ కబ్జాదారుల పై చర్యలు తీసు కోవాలని కోరారు.హైదరాబాద్ లో మొదలైన హైడ్రా ను కాటారం మండల కేంద్రం లోని ఎర్రకుంట, తిమ్మన్న కుంట,ప్రధాన చెరువులు సైతం ఆక్రమించుకొని అక్రమ కట్టడాలను పూనుకున్న వారికి హైడ్రా మాదిరిగా అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.చెరువుల కబ్జాలపై చెరువు కాల్వల పై అధికారులకు ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని,సంబంధిత అధికారులు చూస్తూ పోవద్దని ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని జిల్లా ఉన్నత అధికారులు స్పందించి మండల కేంద్రాల్లో హైడ్రా ను వినియోగించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంథని చిరంజీవి మాదిగ డిమాండ్ చేశారు.

# నూతన ఉపాధ్యాయులుకు నియామక పత్రం అందజేసిన మండల విద్య అధికారి నరసింహ



**వీపనగండ్ల, అక్టోబర్ 17 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు పరిధిలోని వివిధ పాఠశాలలో బుధవారం పదిమంది ప్రైమరీ ప్రాథమిక ఉపాధ్యాయులు మండల విద్యాధికారి నరసింహ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకుని వివిధ పాఠశాలలో బాధ్యతలు తీసుకున్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులుగా హిందీ ఇద్దరూ, తెలుగు ఒకరు, లాంగ్వేజ్ పండిట్ ఒకరు, వ్యాయామ ఉపాధ్యాయులుగా ఒకరు ఉపాధ్యాయులుగా కొత్తగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ,,, ఇటీవల వెలువడిన 2024 ఉపాధ్యాయ నియామక పోటీ పరీక్షలలో తమ ప్రతిభ చూపించి ఉపాధ్యాయులుగా నియమింపబడిన వారికి అభినందనలు తెలిపారు. అలాగే ఉపాధ్యాయ వృత్తి సమాజంలో గౌరవం పెంచే విధంగా ఉండాలని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా బోధన కొనసాగించాలని నూతన ఉపాధ్యాయులను కోరారు. పాఠ్యాంశాలను ప్రణాళిక ప్రకారం పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు దయ్యపు వెంకటేష్, నాగరాజు, ఐ ఈ ఆర్ పి రాములు, ఆపరేటర్ వెంకటేష్, నూతన ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బరిలో యాదగిరి శేఖర్ రావు

## రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర

## ట్రస్మా రాష్ట్ర అధ్యక్షునిగావిస్తృత సేవలు

## గతంలో ఎమ్మెల్సీగా అవకాశం వచ్చిన చివరి నిమిషంలో పార్టీ అధినేత నిర్ణయానికి తలొగ్గి విరమణ










**జన్నారం, నవభూమి:–** ఈసారి జరిగే కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాధ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు సమయత్తమవుతున్నారు. ఆ దిశగా విస్తృత ప్రచారం చేపడుతున్నారు. విద్యా వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న ఆయన రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేశారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కలమడుగు గ్రామానికి చెందినఆయన రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందారు. టిఆర్ఎస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. ఆర్థిక సహాయ సహకారాలు ఎన్నో అందించారు. రాష్ట్ర ఆవిర్భావ మనంతరం పార్టీ మద్దతుతో ఎమ్మెల్సీగా అవకాశం వచ్చినప్పటికీ పార్టీ అధినేత సీనియర్ల నిర్ణయం మేరకు విరమించుకున్నారు. ట్రస్మా ఆధ్వర్యంలో పలు సేవ సంఘాల ద్వారా విస్తృత సేవ కార్యక్రమాలు చేపడుతూ ప్రత్యేక గుర్తింపు పొందారు. పేద విద్యార్థులకు విద్యను ఉచితంగా అందించారు. విద్య వ్యవస్థ ద్వారా గుర్తింపు పొందిన ఆయన పట్టభద్రులమద్దతు తనకే ఉంటుందని ఎంతో నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఓటర్ నమోదు కార్యక్రమం కూడా చేపట్టినట్లు సమాచారం మరికొన్ని నెలల్లో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలిచేందుకు ఇప్పటినుంచే కార్యక్రమాలు చేపట్టారు.

# బీఆర్ఎస్వీ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలి

## బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్

## బొంగ్లూరు నుండి భారీ ర్యాలీగా సమావేశానికి తరలివెళ్దాం



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 16 (నవభూమి ప్రతినిధి):** నగరంలోని తెలంగాణ భవన్ లో నేడు జరిగే బీఆర్ఎస్ విద్యార్థి విభాగం విస్తృత స్థాయి సమావేశానికి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానికంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ భవన్ లో నేడు జరిగే ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరవుతారని చెప్పారు. విద్యార్థుల సమస్యలపై ఆయన ప్రసంగిస్తారని అదేవిధంగా విద్యార్థి విభాగం నాయకులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు, యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సూచన మేరకు ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు మండల, మున్సిపాలిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు తప్పకుండా హాజరుకావాలని కోరారు. గురువారం ఉదయం 9 గంటల లోపు బోంగ్లూరు గేట్ చేరుకోవాలని అక్కడ నుండి ర్యాలీగా అందరం కలిసి బయలుదేరుదామని పిలుపునిచ్చారు.

# పిఆర్‌టియు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుడిమల్ల నరేందర్



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 16 ( నవభూమి ):** మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రానికి చెందిన గుడిమల్ల నరేందర్ ఈ నెల 7,8 తేదీలలో జరిగిన పి.ఆర్. టి.యు( ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ )రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో పి.ఆర్.టి.యు రాష్ట్ర కమిటీ కి జరిగిన ఎన్నికల లో పి.ఆర్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గా గుడిమల్ల నరేందర్ ని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి మరియు దామోదర్ రెడ్డి నియమించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీందర్, రాజన్నలు అభినందనలు తెలియజేశారు.

# గాంధీలో ఐవీఎఫ్ కేంద్రం ప్రారంభం

**గాంధీఆసుపత్రి, నవభూమి** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు.రూ.80 కోట్లతో నిర్మించనున్న విద్యార్థుల వసతి భవనాలకు శంకుస్థాపన చేశారు. 15 రోజుల్లో పేట్లబురుజు మెటర్నిటీ ఆసుపత్రిలోనూ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 6 క్యాన్సర్ కేంద్రాలు, 73 ట్రామా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌లో 32 ఎకరాల్లో రూ.2000 కోట్లతో నిర్మించేందుకు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు వెల్లడించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఐఏఎస్, ఐపీఎస్, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకోవాలని కోరారు.ఏపీ వరద బాధితులకు విరాళం ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు చెక్కు అందజేస్తున్న సికింద్రాబాద్ వాసులు లాలాపేట: ఏపీలో వరద బాధితులకు సికింద్రాబాద్‌కు చెందిన పలువురు చంద్రబాబు అభిమానులు, తెదేపా నాయకులు విరాళం అందజేశారు.